
# మదినిర్ణయం



స్టేషను రావటానికి ఇంకా అయిదు నిమిషాలు ఉన్నా ముందుంటే తొందరగా సులభంగా దిగవచ్చనే ఆశతో తను కూర్చున్న స్థలంలోనించి లేచి నిల్చున్నాడు శంకరం. కంపార్టుమెంటు అంతా ఒక్కసారి పరికించి చూచాడు. ఒంటిమీద పడిన బొగ్గు పొడి దులుపుకొని, వేళ్లతో క్రాపు సరిచేసుకొన్నాడు. పక్కనే ఉన్న చేతిసంచీ తీసుకొని తలుపు దగ్గిరికి వెళ్లి బయటికి తొంగిచూస్తూ నిల్చున్నాడు.

దూరాన్ని మింగుతూ రైలు ముందుకు పరిగెడు **తూంది** లయబద్ధంగా **తాళం** వేసుకుంటూ. **సమాంతరంగా ఉన్న టెలిఫోన్ తీగలపై** ఏవో పిట్టలు కూర్చొని ఉన్నాయి. దూరంగా ఉన్న కొండలు, చెట్లు వెనక్కి పరిగెడుతున్నాయి. ఆరుగంటలైనా వడగాలి తీవ్రత తగ్గలేదు. స్టేషను వస్తూందని గుర్తుగా ఒక్కసారి కూతవేసి రైల్వేగేటు, గన్నవరం అనే బోర్డు, కాబిను దాటి స్టేషన్‌లోకి వెళ్లి ఆగింది పూరీ పాసెంజరు.

కిటికీలోనించి సామాన్లు లోనికి పడేసి వాళ్ల సీట్లకు రక్షణ కల్గించుకోవాలని తొందరపడే వాళ్లు, 'పెళ్లాం పిల్లలతో లోపలకు ఎట్లా ఎక్కాలిరా నాయనా!' అని ఆలోచిస్తూ నిల్చున్న కుటుంబ రావుగాళ్లు, నెత్తిన పెట్టెలు, చంకన సంచులతో రైల్వేకూలీలు ఆగిన రైలుమీదికి ఒక్కసారి పెద్ద పెట్టున దాడిచేశారు. ఎక్కవలిసినవాళ్లు, దిగవలిసిన వాళ్లు తలుపు దగ్గిర బలాబలాలు పరీక్షించుకోవటం మొదలుపెట్టారు. ఈ హడావిడి చూచి చంకల్లో ఉన్న పసిపిల్లలూ, జనసమ్మర్దంలో నలిగిపోతున్న చిన్నపిల్లలూ జరుగుతున్న నాటకానికి 'ప్లేబాక్ సాంగ్' లాగా ఆరున్నొక్క రాగాన్ని అనేక శ్రుతులలో ఆలపించటం మొదలుపెట్టారు. తంటాలుపడి ఎక్కగలిగినవాళ్లు ఎక్కుతున్నారు. ఎక్కలేనివాళ్లు టైము అయిపోతుందేమో, కదిలిపోతుందేమో అనే **ఆదుర్దాతో ఆ పెట్టె దగ్గిరికి, ఈ పెట్టె దగ్గిరికి చిందులు** తొక్కుతున్నారు.

వీడ్కోలు ఇవ్వటానికి వచ్చినవాళ్లు, వాళ్లవాళ్లు


అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

ఐటెక్స్
సౌందర్యదోహదములు



☆ ఐటెక్స్ (కాటుక)
☆ ఐటెక్స్ బిందీ
☆ ఐటెక్స్ కుంకుమ పేస్టు
తయారుచేసినవారు:
అరవింద్ లేబరెటరీస్
పో. బా. 1415 మద్రాసు-17

పెద్దలకు మాత్రమే!!
దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీరు చింతపడవద్దు
జీవన స్పెషల్



రుచిమ్మైన ఆయుర్వేద టానిక్, ఉత్తమ గుణములు కలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యవ్వనవతులుగా ఉందురు.

ఎక్కువ ఫలితానికి:
పాలు వాడటం మంచిది—కావలసినంత దేహవ్యాయామం చేయవలెను—గ్రుడ్లు వాడరాదు.

ముఖ్య గమనిక: జీవనస్పెషల్ మీదేహాన్ని తొందరగా పోషించు శక్తిగలది కాబట్టి మూడు వారములు సేవించిన తర్వాత ఒక వారంరోజులు మానివేయుట చాల అవసరం. లేనియెడల లావై పొదురు లేక దాంపత్య వాంఛ అధిక మగును. ఆరోగ్యం, బలంచేకూరిన వెంటనే మాని వేయవలెను. 450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును ధర రూ. 10/—ప్యాకింగు, పోస్టేజి అదనం.

మేము క్రొత్తగా ప్రవేశ పెట్టినది.. "అమృత లేపనం"
"జీవన స్పెషల్"కు తోడు విక్రయి పట్టునది. 25 వి. లీ. సీసా 1కి రు 10/—లు నికరం. ఉచిత లిటరేచరుకు వ్రాయండి సగం విలువ అడ్వాన్సుగా ఆర్డరుతో పంపవలెను మిగిలినది వి. పి. పి. మీద చెల్లించవలెను. ఆర్డర్లు దిగువ అడ్రసుకు పంపవలెను.
ఉత్తరములన్నియు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

**Manager, Jeevamritham Oushada Sala,**
**CALICUT-1, (S. INDIA)**
Chief Physician: Dr. K. N. RAMDAS. Phone 3607 & 2419
షరా: ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో ముఖ్యమైన అన్ని టౌన్లలో సోల్ ఏజంటులు కావలెను. పరత నిబంధనలకు వ్రాయండి

పడుతున్న బాధలకు కారణమైన ప్రశ్నలన్నీ, అందులో ముఖ్యంగా వైర్యంగాను, అధికార నిర్ల క్ష్యాన్ని నిలదీసినా నిరుత్సాహపర్చాయి. దీనికితోడు "కిళ్ళీ, సిగరెట్, సోడా, లెమన్" కేకలతో ప్లాట్ ఫామ్ దద్దరిల్లిపోతూంది.

మన శంకరం చావుతప్పి కన్ను లొట్టపోయి, గండం గడిచి పిండం బయటపడినట్లు, నలిగిపోయిన బట్ట లతో, రేగిపోయిన జుట్టుతో కిందికి దిగి 'ఇంత మంచి (?)ని ఈ స్టేషనుగో నా జన్మలో ఎప్పుడూ చూడలేదురా బాబూ!' అని అనుకుంటూ చుట్టూ చూస్తూ నిల్చున్నాడు.

'రోజూ వచ్చేవాడికి వీడ్కోలేవరనే ధోరణితో చేతి వాచీ చూసుకొని, నోటినిండా గాలిపీల్చుకొని, గట్టిగా ఈల ఊది పచ్చజెండా ఊపాడు గార్డు.

'ఇదుగో బయలుదేరుతున్నా'నన్నట్లు కూత వేసి తన కర్తవ్యాన్ని నిర్వహించింది రైలుబండి.

"ఏమిటోయ్, శంకరం, అకస్మాత్తుగా ఊడి పడ్డావ్!"

స్టేషన్ మాస్టరు రామనాథంగారి పరామర్శతో స్పృహ కలిగి జేబులోంచి టికెట్టుతీసి ఆయన చేతిలో పెట్టాడు.

"కొంచెం పనిమీద వచ్చానండీ. వీలు చూసుకొని మళ్ళీ కలుస్తా." చిన్నగా నవ్వుతూ స్టేషన్ బయటికి నడిచాడు.

ఆఫీసులో పగలల్లా అలిసిపోయి ఇంటిముఖం పడు తున్న తాలూకాఫీసు గుమాస్తాలాగా సూర్యుడు కంది పోయిన ముఖంతో కొండలచాటుకు పోతున్నాడు.

అక్కడ ఒక రిక్షాగానీ, బండిగానీ లేదు. ఊళ్ళోకి వెళ్ళాలంటే కనీసం మైలున్నర పైగా నడవాలి. తెలిసిన దారికనక కాళ్ళు వాటంతట అవే దారితీశాయి.

* * *

రామనాథం అన్నట్లు తన ప్రయాణం అనుకో కుండానే జరిగింది. తను నిన్న ఆఫీసులో ఏదో అర్జెంట్ కేసు చూస్తూ ఉంటే సొస్సు జవాన్ వచ్చి "సార్, మీకు టెలిగ్రామ్" అన్నాడు. అంతగా శుభవార్తలు అందుకొనే అదృష్టం లేని తనకు టెలిగ్రామ్ అనగానే ముచ్చెమటలు పట్టాయి. ఆ ఒక్క రెండు సెకండ్లలోనే మంచంలో ఉన్న నాయనమ్మ, ఉబ్బసంతో కాలం గడుపుతున్న నాన్నగారు, నీరసంతో బాధపడుతున్న అమ్మ, వృద్ధాప్యంతో రోజులు లెక్కపెడుతున్న దగ్గిర బంధువులగా న్యూస్‌రీలులాగా మెదడులో తిరగటం మొదలుపెట్టారు.

వణుకుతున్న చేతితోనే సంతకం చేసి టెలిగ్రామ్ తీసుకొన్నాడు. చింపుతూంటే వారంరోజుల క్రితం "వాళ్ళ పెళ్ళి చూపులకు తారీఖు నిర్ణయించగానే నీకు తెలుపుతాను" అని నాన్నగారి దగ్గిరనించి వచ్చిన ఉత్తరం జ్ఞాపకం వచ్చి గాభరా తగ్గింది. తన భయా నికి తనలో తానే నవ్వుకొన్నాడు. "నీ అవసరం ఉంది. తక్షణం బయలుదేరు — నరసింహం" అని ఉంది.

తన ఆఫీసరు ఎంత ప్రమాదకరమైన వార్తఅయినా కార్డు రూపంలో ఉంటే నమ్మడుగానీ, ఏ వార్తఅయినా టెలిగ్రామ్ రూపంలో ఉంటే పాపం వెంటనే అడిగిన సెలవు లేదనకుండా ఇస్తాడు! తత్కారణంగా సెలవు కావలసినవాళ్ళు ఇళ్ళదగ్గిరనించి కోరి టెలి

గ్రాములు తెప్పించుకోవటం కూడా జరుగుతూ ఉంటుంది అవసరం గడవటానికి. ఒక వారం సెలవు తీసుకొని ఆరోజు రాత్రి బండికే బయలుదేరి వచ్చేవాడు.

పెళ్ళిచూపులంటేనే తనకు విసుగెత్తిపోయింది. జరగబోయేది నాలుగోసారి. ఇన్నిసార్లు పెళ్ళిచూపులు జరుగుతున్నా తన పెళ్ళి నిర్ణయం కాలేదంటే తనకు పిల్లలు నచ్చకకాదు. తను ఊర్వశి రంభలాంటి పెళ్ళాం కావాలనిగానీ, నాలుగుతరాలకు సరిపడే ఆస్తి కట్నంగా తీసుకొని రావాలనిగానీ కలలు కనటంలేదు. కను ముక్కు తీరు బాగుండి, సంసారాన్ని నడపగలిగిన సామర్థ్యం కలిగి, తన్ని అర్థం చేసుకోగలిగిన సంస్కారంగల స్త్రీ తన భార్య కావాలని కోరిక. పోనీ అవతలి వాళ్ళకు తను నచ్చటంలేదా అంటే అదీ కనపడటం లేదు. తను ఒక్కడే కొడుకు, అందవికారి కాదు. ఏదో బి.యస్సి పాసయ్యాననిపించుకొన్నాడు. కొద్దో గొప్పో వెనక ఆస్తికూడా ఉంది. సెక్రటేరియట్‌లో గుమాస్తా చేస్తూ రెండువందలు పుచ్చుకొంటున్నాడు. సంఘంలో సదుప్రతిష్ఠలకు లోపం లేదు.

ఇకపోతే వచ్చిన పేచీ అల్లా కట్నం దగ్గరే!

మొట్టమొదట పిల్లనిస్తామంటూ వచ్చింది అవధానిగారు. ఆయన నాన్నగారికి బాగా పరిచయస్థులే. "ఏమోయ్ అంటే ఏమోయ్" అనుకొనేంతవరకూ పెరిగిందది వాళ్ళ పరిచయం. సాంప్రదాయికమైన వంశం, గౌరవనీయులు, కొద్దో గొప్పో ఆస్తికూడా ఉన్నవాళ్ళు అని నాన్నగారు, అమ్మ సంబరపడ్డారు.

రేపు పెళ్ళిచూపులనగా క్రితంరోజు రాత్రి భోజనాలు చేసి వసారాలో చేరి ఒక మంచంమీద నాన్నగారూ తనూ, కింద చాప పరుచుకొని అమ్మా కూర్చొని మాటలు చెప్పుకొంటున్నారు. తను మనస్సులోనిమాట వీళ్ళకు ఎట్లా చెప్పాలా అని మథనపడుతున్నాడు. చిన్నతనం నుంచీ ఏ లోటూ లేకుండా పెంచి పెద్దచేసి, తన శ్రేయస్సును మనోవాక్కర్మలా కోరుతున్నవాళ్ళు తన అభిప్రాయాలను, తను అడగబోయే చిన్న కోరికను తోసిపుచ్చుతారనే అవిశ్వాసం లేకపోయినా, సంఘ దృష్ట్యా అంత తేలికగా ఒప్పుకోరేమో అనే అనుమానం పీడిస్తోంది.

"కామాక్షీ! అవబోయే కోడల్ని చూడటానికి రేపు భోజనాలు చెయ్యగానే బయలుదేరాలి.గుర్తుందా?" నవ్వుతూ మరొక్కసారి అమ్మకు జ్ఞాపకం చేశారు నాన్నగారు.

"అంత మర్చిపోతే మీరున్నారుగా గుర్తు చేయటానికి." ఆ బాధ్యతేదో ఇంటి యజమానికే ఒప్పచెప్పింది అమ్మ.

అదే సమయమనుకొని తను "నాన్నగారూ! నేను మీతో ఒక్క విషయం చెప్పాలనుకొంటున్నాను" అన్నాడు.

ఏమిటన్నట్లు ఇద్దరూ తలలెత్తి తనవైపు చూశారు. తను దూరంగా ఉన్న చెట్లవంక చూస్తూ, ఇన్నాళ్ళూ రాత్రీ, పగలనక దేన్ని గురించి తదేకంగా ఆలోచిస్తున్నాడో ఆ విషయాన్ని కాస్త బయట పెట్టాడు.

"మీకు నచ్చిన పిల్లను చేసుకోవటానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. నా బాగోగులు మీకన్నా ఎక్కువ కోరేవాళ్ళు ఎవరున్నారు? చిన్నతనంనించీ ఇప్పటిదాకా ఏ లోపం లేకుండా పెంచి పెద్దచేసి ఒక వ్యక్తిగా తయారుచేశారు. నాకు మీకన్న గౌరవనీయులూ, పూజ్యులూ లేరు. మీకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నా ననుకోవద్దు. ఈ నా చిన్న మనవి సాంతం వినమని ప్రార్థిస్తున్నాను. నాకు జ్ఞానం తెలిసిన దగ్గరనించీ, లోకంలో జరుగుతున్న న్యాయాన్యాయాలు గ్రహించగలిగే స్థితికి వచ్చినప్పటినించీ, మనుష్యుల మాటలనూ చేతలనూ చదవగలిగిన రోజునించీ వరకట్నంవల్ల జరుగుతున్న ఘోరాన్యాయాల గూర్చి ఆలోచించని క్షణం లేదు. దీనివల్ల పెళ్ళిపీట లెక్కి పెళ్ళి ఆగిపోవటం, వరకట్నశేషం ఇవ్వలేదని కోడలిని పుట్టింటికి తరమటం, ఇవ్వకపోతే తీసుకు వెళ్ళమని బెదిరించటం, వరకట్నం ఇవ్వలేక సకాలంలో పెళ్ళి చెయ్యలేక వయసుమీరిన కూతురు గుండెలమీద కుంపటిగా ఉండటం, కట్నాన్ని తేవటానికి తమకు ఉన్న ఆస్తిపాస్తులను తెగనమ్మటం, మరునాడు వాళ్ళు బజారు పాలుకావటం, ఈ పరిస్థితులు చూడలేక ఆత్మహత్యలకు పాల్పడటం మనం లోకంలో ఎన్నో చూస్తున్నాము. కనక మన మనసుకు అన్ని విధాలా నచ్చిన పిల్లను కట్నం లేకుండా చేసుకోవాలని కోరికగా ఉంది. కనక మీరు పరిస్థితులనూ, నన్నూ అర్థం చేసుకొని నా కోరిక తీరుస్తారని తలుస్తాను."

> **వరకట్నం దురాచారం అని అందరూ అంగీకరిస్తారు. కన్యాదాతలు గతిలేక కట్నం ఇవ్వడానికి అంగీకరిస్తారు. కట్నం తీసుకొనడం తప్పని తెలిసికూడా ఎదుటివారు తీసుకొంటారు. భాగ్యవంతులకే ఇది తలనొప్పిగా పరిణమించే** అచారం అయినప్పుడు పేదవారి మాట చెప్పడానికి ఏముంది? కాని చిత్రమేమిటంటే — **ఎవరైనా సహృదయులు, సంస్కారవంతులు కట్నం తీసుకొనడానికి అంగీకరించకపోతే సంఘంలో తల ఎత్తుకొని తిరగలేరు, మరి!**

ఒక్క నిమిషం నిశ్శబ్దంగా గడిచింది.

"అదేమిటిరా, శంకరం! ఆయన ఐదువేలు లాంఛనాలు ఇస్తానంటుంటే! మనమేమైనా వాళ్ళ గొంతుకల మీద కూర్చుని ఇస్తావా చస్తావా అన్నామా? వాళ్ళు ఇవ్వగలరు — ఇస్తారు. డబ్బు ఎవ్వరికైనా చేదట్రా! నువ్వు పుస్తకాలు చదివి, ఉపన్యాసాలు విని ఇట్లా మాట్లాడుతున్నావుగానీ, ఎవరు కట్నం లేకుండా పెళ్ళి చేసుకున్నారో చూపెట్టు? మొన్న 'వరకట్న నిషేధ సంఘం' అధ్యక్షుడు సుబ్బారావు లేడూ— మా స్నేహితుడి తండ్రి—ఆయన ఏంచేశాడు? తన కొడుక్కి పదివేలూ, మూడు ఎకరాల మాగాణీ తీసుకొన్నాడు. ఇది వంశాచారంగా వస్తున్నదిగానీ మనం మొదలుపెట్టామా? ఏమిటో... నీ పిచ్చిగానీ మనం ఒకళ్ళం మడి కట్టుకొంటే సరిపోతుందా? కనక పిచ్చి పిచ్చి ఆలోచనలతో బుర్ర పాడుచేసుకోకు." లోకసహజంగానూ, అనాదిగా వస్తున్న ఆచారంగానూ సాగిపోతున్న ఈ వరకట్నం ఒక్కసారిగా వదులుకోవటానికి మనస్సు ఒప్పక తనని ఆలోచనల వైపుకు తిప్పటానికి సాయశక్తులా ప్రయత్నించారు నాన్నగారు.

"అది కాదండీ! ఆయన కట్నం ఇస్తామంటున్నారన్న నిజమే. కానీ ఎవరైనా, ముఖ్యంగా ఈ రోజుల్లో, ఐదువేలూ, లాంఛనాలూ, పెండ్లిఖర్చులూ ఇదంతా సంతోషంగా భరించగలరా? లోకంలో వేలకువేలు కట్నం రూపంలో ఇస్తున్నారంటే కారణం — తన కూతురికి మంచి సంబంధం తేవాలనే ఆశ, ఇవ్వకపోతే పెళ్ళి అవదేమో అనే భయం. ఏదో డబ్బు ఉన్నవాడు ఇస్తే, అది చూసి డబ్బు లేనివాణ్ణి దానికోసం నానా యాతనలూ పెట్టటం భావ్యమా? 'ఫలానావారి అబ్బాయికి ఆరువేలు ఇచ్చారు. అతనికన్నా మావాడు దేంట్లో తీసిపోయాడో చెప్పండి?' అని ఎదురు ప్రశ్న. ఇది మనం ప్రతి నిమిషం చూచే విషయం. ఎవ్వరికి వాళ్ళు దీనివల్ల జరుగుతున్న ఘోరాలు పట్టించుకోకపోతే దీనికి అంతం ఎప్పుడో మీరే చెప్పండి! 'నన్ను ముట్టుకోకు నామాలకాకి' అన్న విధంగా అయితే ఈ పరిస్థితులు బాగుపడే రోజులు ఎప్పటికి వస్తాయి? అయినా ఇంకో విషయం బాగా ఆలోచించండి. ఇప్పుడు మనం కట్నం తీసుకోకపోతే రోజులు గడవవు అనే పరిస్థితులలో లేముకదా! కొద్దో గొప్పో మనది మనకు ఉంది. మనం కట్నంపై ఆధారపడవలసిన అవసరంలేదు. కనక దయచేసి మీరు బాగా ఆలోచించండి." తనకు చేతనైనంతవరకూ ఆయనను ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఆయన కొద్దిసేపు ఆలోచించి ఏమనుకొన్నారో ఏమో "సరే. రేపు ఆలోచిద్దాము. పొద్దుపోయింది. ఇక పడుకో" అని ఆ విషయాన్ని అంతటితో ఆపు చేశారు.

తమ ఇద్దరిమధ్యా ఇంత ఘర్షణ జరుగుతున్నా అమ్మ ఎందుకు కల్పించుకోలేదో అని చాలా ఆశ్చర్య పడ్డాడు. ఆలోచనల మధ్య ఎప్పుడు నిద్ర పట్టిందో తనకే తెలియదు.

మరునాడు తను నిద్ర లేచేసరికి నాన్నగారి సంధ్యావందనం కూడా అయిపోయింది. తను స్నానం చేసి వస్తూ ఉంటే ఆయన తనకేసి చూచి నవ్వుతూ, "మొత్తానికి రాత్రి మీ అమ్మ నీ తరఫున వాదించి నాచేత ఒప్పించింది" అన్నారు.

తను వెంటనే వంటఇంట్లోకి పరిగెత్తుకొని వెళ్ళి అమ్మ రెండుకాళ్ళు కళ్ళకద్దుకొన్నాడు.

"అ ...మ్మా!" అంతకంటే తనకు ఆ ఆనందంలో మాటలు రాలేదు.

"పిచ్చివాడా! లే." ప్రేమగా తల నిమిరింది.

ప్రప్రథమంగా హిమాలయ శిఖరాగ్రాన్ని అధిరోహించిన హిల్లరీ, టెన్సింగ్‌లకన్నా, భూపరిధికి అవతల దిగ్విజయయాత్ర చేసివచ్చిన యూరీ గగారిన్‌కన్నా ఎక్కువగా గర్వపడ్డాడు తను.

ఆరోజు మధ్యాహ్నమే అవధానిగారింటికి వెళ్ళారు. చేయవలసిన మర్యాదలన్నీ అయ్యాక తనకు ఎదురుగా పిల్లను తెచ్చి కూర్చోపెట్టారు. నాన్నగారు, అమ్మ ఏవో ప్రశ్నలు వేశారు. కొంచెంసేపు కూర్చొని ఇంటికి వచ్చారు.


జొన్నాభట్ల
మృత్యుంజయ శర్మ



దూరం నుంచి ఎంతో రమ్యంగా కనిపిస్తున్నావు
దగ్గర నుంచి కూడా అంత సౌందర్యంతోను శోభిల్లుతున్నావు

కారణం, లాక్టో-కేలమైన్
వాడడం వల్లనే !

మీరూ లాక్టో—కేలమైన్ వాడండి—ఈ కాస్మెటిక్ మాత్రమే చర్మమండలి లోపాలను సరిదిద్దుతుంది:
ఇప్పుడు సౌందర్యముతో వుండండి-లాక్టో—కేలమైన్ 'మేక్—అప్'కు ఉత్తమమైనది. అది చర్మమండలి లోపాలను తేలికగా, మృదువుగా సరిదిద్దుతుంది.
ఎల్లప్పుడు సౌందర్యముతో వుండండి—మీ చర్మానికి మేలుచేసి... దానిని స్వచ్ఛముగా మెరిసేటట్టుచేసే—కేలమైన్, విచ్ హాజెల్ లాక్టో - కేలమైన్ లోవున్నవి.
ఇప్పుడు పిల్ఫర్ ప్రూఫ్ సీసాలో, కార్టన్‌తో దొరుకు చున్నది.




లాక్టో-కేలమైన్ వాడి అత్యంత సౌందర్యముతో వుండండి

Bensons/I-CIL-9 Tel.

లాక్టో కేలమైన్ శ్రేణిలో క్రీం, టాల్క్ కూడ లభిస్తున్నవి

సాయంత్రం అవధానిగారు, నాన్నగారు ప్రతి రోజు మాదిరిగానే షికారు వెళ్ళినప్పుడు "మా అబ్బాయి కట్నం లేకుండా మీ అమ్మాయిని చేసుకోవాలను కొంటున్నాడోయ్!" అని అన్నారట. ఆయన నడుస్తున్నవాడల్లా ఠక్కున ఆగిపోయి గీక్ష్ణంగా నాన్న వైపు, చూస్తూ "ఏమోయ్, సరసింహం! నేనేమైనా కట్నం ఇవ్వలేనివాణ్ణి అనా నామీద నీ జాలి?" అని అన్నారట. ఈయన ఎంత సర్ది చెప్పబోయినా "డబ్బు ఇస్తామంటుంటే వద్దనేవాడెవడైనా ఉన్నాడా? దీనిలో ఏదో గూడుపుఠాణీ ఉంది" అని పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళిపోయారట.

ఆరోజు రాత్రి నాన్నగారి కోపావేశం తలుచుకొంటే ఇప్పటికీ ఒళ్ళు జలదరిస్తుంది. "నీమూలాన మా పరువు ప్రతిష్ఠలు గంగల్లో కలిసే రోజులు వచ్చాయి. ఆదర్శం, సంఘం అంటూ ఉపన్యాసాలు దంచావుగా! ఇప్పుడు చెప్పు వాళ్ళకు సమాధానం!" ఒకటేమిటి, కోపం చల్లారిపోయేదాకా ఆ వాగ్ధాటి ఆగలేదు!

రెండురోజుల తరవాత అమ్మ కంట నీరు పెట్టుకుంటూ చెప్పిన విషయం విని నిశ్చేష్టుడే అయ్యాడు. అవధానిగారి భార్య పక్కింటి ఆవిడతో "మేము పై మెరుగులు చూచి మోసపోయాము. ఏ లోపమూ లేకపోతే కట్నం ఇస్తామంటుంటే వద్దంటారుటమ్మా! ఈరోజుల్లో డబ్బు ఎవ్వరికన్నా చేదా! ఆ బస్తీల్లో చదువుతూ ఏమేమి గ్రంథాలు నడిపాడో మహానుభావుడు ఎవ్వరికి తెలుసు! పైగా వాటిని కప్పిపుచ్చుకోవటానికి ఈ ధర్మసూత్రాలు ఒకటి. పోనీ పెద్దవాళ్ళకైనా బుద్ధి ఉండక్కర్లేదుటమ్మా? పోనీలేమ్మా, ఏదో దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకొన్నాము. చేతులు కాలిన తరవాత ఆకుల కోసరం పరిగెత్తకుండా ముందే కళ్ళు తెరిచాము. ఇంత దేశంలో మా అమ్మాయికి మొగుడే దొరక్కపోడు" అన్నదిట.

ఈ పరిస్థితులను చూచి నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు. మంచికిపోతే చెడు ఎదురవుతుందని అందుకే అన్నారేమో!

పెద్ద పెద్ద దుకాణాలలో గాజు బీరువాలలోపల విద్యుద్దీపాల మెరుగులలో ఉన్న వస్తువులను చూచి, బయట రోడ్డు పక్కన వాటికన్నా నాణ్యమైనవి అయినా, తక్కువ ఖరీదుకు ఇస్తానని మొత్తుకుంటున్నా కొనటానికి జనం ఎందుకు సందేహిస్తారో తనకు అప్పుడు అర్థమైంది. వస్తువుకు ఎంత ఖరీదు పెడితే అంత విలవ! మానవనైజమే అంతేమో!

తరవాత రెండుసార్లు పెళ్లి సంబంధాలు వచ్చాయి గానీ తను తనమాటమీదే ఉండటంవల్ల . అవికూడా మొదటిదానిలాగానే ప్రవర్తన మీద, మగసిరి మీద, వంశప్రతిష్ఠ మీద మరింత గట్టిగా ముద్రలు వేసి వెళ్లిపోయాయి. అప్పటినించీ నాన్నగారు, అమ్మ "అసలు వీడు ఒక ఇంటివాడయ్యే యోగ్యత ఉందా? అది చూచే భాగ్యం మనకు ఉందా?" అని మానసిక వేదనతో సగమై పోతున్నారు.

* * *

తల వంచుకొని ఆలోచిస్తూ నడుస్తున్నవాడల్లా ఎదురుగా లారీ వస్తున్న శబ్దానికి తల ఎత్తి చుట్టుపక్కల చూచి 'అరే చాలాదూరం వచ్చేశానే!

చెరువు కూడా వచ్చేసింది. ఒక్క పావుగంటలో ఇల్లు చేరుకోవచ్చు' అనుకుంటూ వేగంగా నడక సాగించాడు.

'నేను జీవితంలో చేద్దామనుకొన్న మంచి పని ఇది ఒక్కటే. ఆచరణలో పెట్టడం కష్టమే అనుకొన్నా మరీ ఇంత క్లిష్ట పరిస్థితులను సృష్టిస్తుందని అనుకోలేదు. నామూలాన వంశానికి అపకీర్తి, తల్లిదండ్రులకు అవమానం, ఆవేదన! నేను సంఘక్షేమం, ఆదర్శం అని పాకులాడుతున్నాను. అదేమో విపత్పరిణామాలకు దారి తీస్తూంది. ఇట్లా ఎంత కాలమని అటు వాళ్లని మనోవ్యధకు గురిచేస్తూ నేను బాధ పడాలి? నేను వాళ్లకు ఈ వయస్సులో ఇచ్చే ప్రతిఫలం ఇదేనా? ఛీ! ఒక్కొక్కసారి ఈ ప్రపంచంపై విరక్తి పుడుతూంది. మంచిని మంచిగా చూడటం మరుగున పడిపోతూంది. ఈసారి ఏదో విధంగా ఈ విషయాన్ని పరిష్కరించాలి' అని ఆలోచిస్తూ ఇల్లు చేరుకొన్నాడు శంకరం.

అప్పటికి బాగా చీకటిపడింది.

• • • •

మరునాడు ఉదయం మాటల సందర్భంలో "నాన్నగారూ! వీళ్లు ఎంత కట్నం ఇస్తామంటున్నారు?" అని అడిగినప్పుడు ఆయన 'శంకరానికి మతి పోయిందా? లేక లోకాన్ని అర్థం చేసుకొని దారిలోకి వచ్చాడా?' అని అయోమయంగా చూస్తూ ఉండిపోయారు.

"నిజంగానే అడుగుతున్నానండీ! వాళ్ళు బాగా ఆస్తి ఉన్నవాళ్లేనా? ఎంతవరకూ ఇవ్వగలరు?"

రెండోసారి కూడా అదే ప్రశ్న గట్టిగా అడిగినప్పుడు మనవాడు దారిలోకి వచ్చాడనే సంతోషంతో ఆయన ఉక్కిరిబిక్కిరై పోయారు.

"కామాక్షీ, మనవాడికి పెళ్లి అయిపోతుందేవ్!" ఇన్నాళ్లూ మనసులో బాధిస్తున్న అనుమానం కాస్తా బయట పెట్టేశారు.

ఆ కేక విని కూర వేయిస్తున్న గరిటెతో అట్లాగే బయటకు వచ్చి గుమ్మం దగ్గిర నుంచున్నారు కామాక్షమ్మగారు.

"మనవాడు కట్నం తీసుకోవటానికి ఒప్పుకొన్నాడు, తెలుసా!" నవ్వుతూ భార్య ముఖంలోకి చూచారు, ఆలస్యమైనా నేనే గెల్చాననే గర్వంతో.

ఆవిడ నవ్వుతూన్న శంకరం వైపు ఒకసారి తీక్షణంగా చూచారు. "ఇహనేం! తండ్రీ కొడుకులు ఒకటయ్యారు" అంటూ వంటగదిలోకి వెళ్లిపోయారు.

"నాన్నగారూ! అనుకున్న కట్నమంతా రెండు రోజులు ముందుగానే మనకు ముట్ట చెప్పాలి. నాదగ్గిర దాస్తాను."

"సరే, అలాగేలే" అని సంతృప్తిపడి ఉత్తరీయం దులిపి భుజంపై వేసుకొని వీధిలోకి వెళ్లిపోయారు.

• • •

పెళ్లిచూపులు చాలా ఘనంగా జరిగాయి. పెళ్లికూతురు మన శంకరానికి బాగా నచ్చింది. అటువైపు వాళ్ళు పెద్ద ఆస్తిపరులు కాకపోయినా మరీ అంత లేనివాళ్ళు కాదు. శంకరం అంగీకారం ఉండనే ఉందని నరసింహంగారు, పెళ్లికూతురు తండ్రి వెంకటకృష్ణయ్యగారు తనకు చిరపరిచితులైనా, వాళ్ళు ఆరువేలు ఇస్తామంటే "కాదు కూడదు, ఎనిమిది వేలు, లాంఛనాలు లేందే కష్టం" అని నిర్మొహమాటంగా అడిగారు. పైగా రెండురోజులు ముందుగానే మొత్తం సొమ్ము మా అబ్బాయికి ఇవ్వాలని కూడా షరతు పెట్టారు. వాళ్ళు వాటికి ఒప్పుకొని పది రోజులలో ఉన్న ముహూర్తం నిశ్చయించటం, మొత్తం డబ్బు పెండ్లి కొడుక్కి ఇచ్చెయ్యటం అప్పటికప్పుడే జరిగిపోయాయి.

శంకరం తన సెలవు మరొక పదిహేనురోజులు పొడిగించాడు. నరసింహంగారి ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా ఉన్నాయి. బజార్లో తల పైకెత్తి గర్వంగా, ధీమాగా నలుగురిలో నడవగలుగుతున్నారు. పోయాయనుకొన్న పరువు ప్రతిష్ఠలు వడ్డీతోసహా వచ్చాయి. ఇకపోతే కామాక్షమ్మగారు 'తన కొడుకు ఒక ఇంటివాడవుతున్నా'డని సంతోషంగా ఉన్నా వాడిలోని ఆకస్మికమయిన మార్పుకు కారణం తెలియక తికమక పడుతున్నారు.

శుభలేఖలు బంధుమిత్రులందరికీ పంచి పెట్టారు. ముఖ్యస్నేహితులు ప్రసాద్, రావు, ప్రభు, కరీం రెండురోజులు ముందుగానే వచ్చారు. వాళ్ళు శంకరాన్ని నిలేసి "చదువుకొనేరోజుల్లో కట్నం తీసుకోకూడదని ఊకదంపు ఉపన్యాసాలు ఇచ్చేవాడివి. ఇప్పుడు ఎట్లా ఎనిమిదివేలు తీసుకొన్నావురా?" అని అడిగారు.

శంకరం నవ్వి ఊరుకొన్నాడు వేదాంతిలాగా, అంతకంటే చేసేదిలేక.

• • •

నరసింహంగారి పలుకుబడి, పేరు ప్రతిష్ఠల ప్రతినిధిగా పెండ్లి పందిరి బంధుమిత్ర పరివారంతో నిండిపోయింది. మంగళవాద్యాలతో, కన్నెపిల్లల కిలకిలారావాలతో, పురోహితుల మంత్రోచ్చారణలతో, పెళ్లిపెద్దల పురమాయింపులతో పెళ్లిపందిరి మారుమోగిపోతూంది. తాటాకు విసనకర్రలు మహోజోరుగా పని చేస్తున్నాయి. చిన్నపిల్లలను సముదాయించలేక తల్లులు నానాయాతనా పడుతున్నారు. ముహూర్త సమయం సమీపిస్తూంది. వధూవరులచేత పురోహితులు శాస్త్రరీత్యా చెయ్యవలిసిన విధులను చేయిస్తున్నారు.

మంగళసూత్రధారణ అయింది. వధూవరులకు వచ్చిన బంధుమిత్రులు కానుకలు చదివిస్తున్నారు. శంకరం మిత్రబృందం అంతా కలిసి వధూవరులకు రాధామాధవుల వెండి విగ్రహం, టేబుల్ ఫాన్, రేడియో కానుకలుగా ఇచ్చారు.

కానుకలు చదివించటం అయిన తరవాత పురోహితుడు లేచి నిలుచుని "ఒక్క నిమిషం నిశ్శబ్దంగా ఉండాలని మనవి. నూతన వరుడైన శ్రీ శంకరంగారు నిన్న, తన కట్నం బాపతు తీసుకొన్న ఎనిమిదివేల రూపాయలను రక్షణనిధికి సమర్పించి దేశరక్షణకు తోడ్పడటమే కాకుండా భావికాలానికి మార్గదర్శకులైనారని తెలుపుటకు సంతసించుచున్నాను" అని శంకరం చెప్పమన్నదానికి నాలుగు విశేషణాలు కలిపి చెప్పి కూర్చొన్నారు.

నరసింహంగారూ, వెంకటకృష్ణయ్యగారూ లోపల కారాలు మిరియాలు నూరుతున్నా పైకి మాత్రం పరువు నిలుపుకోటానికి అయినా నలుగురితో పాటు సంతోషం వెల్లడించక తప్పలేదు. ఇక శంకరం మిత్రబృందం సంగతి చెప్పనే అక్కర్లేదు. ఉత్సాహంతో ఎగిరి గంతులు వేస్తున్నారు. ఇట్లాంటిదేదో అవుతుందని మొదటనే ఊహామాత్రంగా అనుమానించిన కామాక్షమ్మగారు కొడుకువైపు ప్రేమపూర్వకంగా చూచారు. అదే అతనికి వేయి ఏనుగుల బలాన్ని ఇచ్చింది.

ఇకపోతే కొత్తపెళ్లికూతురు కమల తను చేసిన పనికి ఏమాలోచిస్తూందో తెలుసుకోవాలనీ, కనీసం ముఖకవళికలబట్టి అయినా ఊహించాలని ఆదుర్దాగా భార్యవైపు చూచాడు. కానీ తల వంచుకొని ఎప్పటి మాదిరిగానే కూర్చొని ఉంది.



మహనీయుడు

ఫోటో—ఎమ్. ఎస్. శ్రీనివాసమూర్తి (హైదరాబాదు)

• • •

అపురూపంగా సుందరంగా పెళ్లికూతురిని అలంకరించి శోభనపు గదిలోనికి నెట్టి బయట గొళ్లెం పెట్టారు. శంకరం మంచంమీద పడుకొని, కొద్దిసేపట్లో తన దగ్గిరికి రాబోతున్న భార్యారత్నాన్ని గూర్చి కలలు కంటున్నాడు. గొళ్లెం చప్పుడుకు లేచి, గుమ్మం దగ్గిర సిగ్గుతో తల వంచుకొని కుడికాలి బొటనవ్రేలితో నేలపై తనకు తెలియని భాషలో ఏదో వ్రాస్తూ ఉన్న భార్యను దగ్గిరికి తీసుకొన్నాడు.

"మీలాంటి భర్త దొరకటం నా అదృష్టం!" సిగ్గుపడుతూ అన్నది కమల.

"పిచ్చిదానా! నన్ను అర్థం చేసుకొన్న భార్య దొరకటం నా అదృష్టం కాదూ?" తేలికపడిన మనస్సుతో అన్నాడు శంకరం. ★